విషయము నెం. 70 :

రి.క.నెం.5527/86/హెచ్2,

విషయము:- చినముషిడివాడ గ్రామం - సర్వే నెం.54/8, 9/పార్టు మరియు 11/పార్టు లో శ్రీమతి సి.హెచ్.సింహాచలం మరియు తదితరులు పెట్టుకున్న లేఅవుట్ ధరఖాస్తు ఆమోదం గురించి.

---

చినముషిడివాడ గ్రామం పంచాయితీ, సర్పంచ్ వారు తమ లేఖ తే/26-7-1986 దిలో సర్వే నెం.54/8, 9పార్టు మరియు 11/పార్టు చినముషిడివాడ గ్రామంలో ఎ.1-35లకు శ్రీమతి సి.హెచ్.సింహాచలం మరియు తదితరులు పెట్టుకున్న లేఅవుట్ ధరఖాస్తును నగరాభివృద్ధి సంస్థకు పంపియున్నారు.

నగరాభివృద్ధి సంస్థ తన తీర్మానము నెం.195, తే/24-2-1987దిలో నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు మరియు శ్రీ ఆళ్ల రామచంద్రరావు శాసన సభ్యులు మరియు నగరాభివృద్ధి సంస్థ సభ్యులు ఆ లేఅవుటును తనిఖీ చేసిన తరువాత నగరాభివృద్ధి సంస్థ కమిటీకి పెట్టవలసినదిగా ఆదేశించడమైనది.

తరువాత శ్రీ ఆళ్లరామచంద్రరావు, శాసన సభ్యులు, తే/8-6-87దిలో ఈ లేఅవుట్‌ను పరిశీలించి తన లేఖ తే/8-6-87దిలో ఈ లేఅవుట్‌ను విడుదల చేయుటకు వారి సమ్మతిని తెలియపరచిరి. నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు వారు తే/20-6-87దిన ఈ లేఅవుట్‌ను పరిశీలించి ప్రతిపాదిత లేఅవుట్‌లో మార్పు చేయుటకు ఆదేశించిరి.

దాని ప్రకారము 30- అడుగుల రోడ్డు పడమర దిక్కుగా ప్రతిపాదించుట జరిగినది. ఆ 30 అడుగుల రోడ్డులో 18 అడుగుల వెడల్పు రోడ్డు ఈ సర్వే నెం.54/8పార్టు, 9 పార్టు మరియు 11/పార్టులో వచ్చినట్లును మిగతా 12 అడుగుల వెడల్పు రోడ్డు శ్రీ ఆర్.సుందర నాయుడు, తదితరులు పెట్టుకున్న లేఅవుట్‌లో వచ్చినట్లును చూపించుతూ ఈ రోడ్డు తిన్నగా 40 అడుగుల రోడ్డును కలియునట్లు మార్చడమైనది. త్రిభుజాకారముతో నున్న భూమిని ఉత్తర దిక్కుగా నున్న 40 అడుగుల రోడ్డు ప్రక్కన చూపబడినది.

ప్రతిపాదిత లేఅవుట్‌లో భూవినియోగము క్రింద చూపించిన విధముగా నున్నది.

| | | | |
|---|---|---|---|
| మొత్తం లేఅవుటు విస్తీర్ణం | : | ఎ.1-35 | |
| ప్లాట్లు కొరకు వినియోగించబడినది | : | ఎ. 0-81 | - 60 శాతం |
| రోడ్లు కొరకు వినియోగించబడినది | : | ఎ. 0-37 | - 27-40 శాతం |
| పార్కు కొరకు వినియోగించబడినది | : | ఎ. 0-17 | - 12-60 శాతం |
| | : | ఎ. 1-35 | - 100 శాతం |

పైన చెప్పిన ప్రకారం వచ్చు ప్లాట్ల సంఖ్య - 16

ప్లాట్ల కొలత వివరములు - 35?' ఇంట 66'

నగరాభివృద్ధి సంస్థ ఆమోదము కొరకు చినముషిడివాడ సర్వే నెం.54/8, 9/పార్టు మరియు 11/పార్టులో విస్తీర్ణం ఎ.1-35లకు తయారు చేసిన ప్రతిపాదిత ప్లానును ఉంచడమైనది.

70

70 మార్గదర్శక సూత్రములు పరిధిలో యున్నయెడల లేఅవుట్‌ను ఆమోదించవలసినదిగా ఉపాధ్యక్షుల వారిని నియామకము చేయుచూ తీర్మానించడమైనది.

అధ్యక్షులు.